### అమెరికా మొగుడే కావాలంటున్న చెల్లెలికి ఆ అన్నయ్య చెప్పిన గుణపాఠం

# అమెరికా మొగుడు

వాసాల వెంకట్రావు కథ

సాయంత్రం ఆరవుతోంది.

పబ్లిక్ పార్కు మనుషులతో నిండిపోయి కిటకిటలాడుతోంది.

పార్కులోకి వెళ్లి ఓ చెట్టుక్రింద కూర్చున్నాడు లక్ష్మణ్.

లక్ష్మణ్ హీరో 'సుమన్'లా అందగాడు కాకపోయినా బాగానే వుంటాడు. ఓ గవర్నమెంటాఫీసులో జాబ్ చేస్తున్నాడు. 'చాలా మంచివాడు. చురుకైనవాడు' అని అతడ్ని ఎరిగిన అందరూ అంటుంటారు. ఈ మధ్యే అతను ముప్పై రెండో సంవత్సరంలోకి అడుగుపెట్టాడు. ఇంకా పెళ్లికాలేదు. బ్రహ్మచారి!

కొంతమంది యువతీయువకులు అక్కడక్కడా జంటలు జంటలుగా కూర్చుని కబుర్లాడుకోవడాన్ని చూసి బాధగా మూలిగాడు లక్ష్మణ్.

''ఛ... ఎందుకీ బ్రతుకు? ఎవరికోసం ఈ బ్రతుకు? ముప్పై రెండు సంవత్సరాలొచ్చినా స్త్రీ సరసమూ, స్త్రీ సాంగత్యమూ లేని ఈ బ్రతుకెందుకు?... హుఁ... నాకీ జన్మలో పెళ్లవుతుందా? లేక జీవితాంతం ఇలాగే ఒంటరిగా, బ్రహ్మచారిగా బ్రతకడమేనా?'' విషాదంగా మనసులో అనుకున్నాడు. కాసేపటికి నీరసంగా పార్కులోంచి బయటకు వచ్చేశాడు.

ఇంట్లో తన గదిలో మిర్రర్ముందు కూర్చుని, తల వెంట్రుకలని చూసుకున్నాడు. కొన్ని తెల్లని వెంట్రుకలు వెక్కిరిస్తున్నట్లుగా కనిపించాయతనికి. వాటిని ఒక్కొక్కటే పీకేశాడు. అలా రోజూ అతను పీకేస్తూనే వున్నాడు. తెల్ల వెంట్రుకలు



వస్తూనే వున్నాయి. అందుకే చాలావరకు బట్టగుండు వచ్చేసిందతనికి. దుఃఖంలో తన బట్టగుండుమీద గట్టిగా మొట్టుకున్నాడు. తర్వాత 'ఓరి దేవుడా!' అని బిగ్గరగా అరిచాడు.

ఆ అరుపుకి వంటింట్లో వున్న అతని బామ్మ పరుగున వచ్చేసింది.

బామ్మనుచూసి ఇంకా బిగ్గరగా అరిచా

డు లక్ష్మణ్.

కొయ్యబారిపోయింది బామ్మ. అంతలోనే సర్దుకుని, అతని ప్రక్కనే కూర్చుని బట్టగుండు నిమురుతూ "ఏరా కన్నా ఆకలవుతోందా? చెప్పరా కన్నా" అంది ఆప్యాయంగా.

"ఆకలవడం అయింది. ఇప్పుడు నా వయసెంతే బామ్మా?" జీరగొంతులో అడిగాడు లక్ష్మణ్.

"ఎంతరా కన్నా... ముప్పై రెండు. అంతేగా..." అంది బామ్మ.

"అబ్బ నీయమ్మ కడుపుకాల. అయిదో పదో అయినట్టు ఎంత ఈజీగా చెబుతున్నావే ముప్పై రెండేగా అని!"

"ఏమైందిరా... అసలు నీకివాళేమయింది?" కసురుకుంది బామ్మ.

"ఇంకా ఏం కాలేదు. కాసేపట్లో ఒకటి కాబోతోంది!"

"ఏం కాబోతోంది నాన్నా?"

"ఓ నిండు ప్రాణం పోబోతుంది!"

"ఎవరి నిండు ప్రాణం కన్నా?"

"నీ మనవడి నిండుప్రాణంబామ్మా..."

బామ్మ షాక్‌కు గురైంది. ఊహించని ఆమాటకు "నాన్నా!" అంది భయవిహ్వాలంగా.

"అవును బామ్మా నేను చనిపోవడానికి నిశ్చయించుకున్నాను"

"కన్నా!" అరిచింది బామ్మ.

ఆమె అరుపుకి అదిరి పడ్డాడు లక్ష్మణ్.

అబ్బా నువ్వలా గట్టిగా అరవకే బామ్మా. అలా గట్టిగా అరిస్తే అమ్మా నాన్నలకు వినిపిస్తుంది"

"కన్నా!" ఈసారి మెల్లగా అరిచింది బామ్మ.

"అదీ... అలా మెల్లగాలరుపు బాగుంది"

"కన్నా... నీకేమైందని చావడానికి నిశ్చయించుకున్నావురా"

"ఏం కాలేదనే చావడానికి నిశ్చయించుకున్నాను బామ్మా..."

"అలా పిచ్చిపిచ్చిగా మాట్లాడకురా కన్నా.... నీతో మా ఆయన్ని చూసుకుంటూ ఈ జీవితాన్ని ఇలా గడుపుకొస్తున్నాను. నువ్వు చావాలని నిశ్చయించుకుంటే నేను కూడా చచ్చిపోతాను. ఆ..." బాధగా అంది బామ్మ.

"అబ్బబ్బ నువ్వెందుకు నాతోపాటు చావడమే... నేనంటే నా కోరికలు తీరడం లేదని చావాలనుకుంటున్నాను." విషాదంగా చెప్పాడు లక్ష్మణ్.

"నీ కోరికలు తీరడంలేదా కన్నా? పిచ్చి కన్నా! ఈ బామ్మలేదూ నీ కోరికలు తీర్చడానికి! చెప్పు కొండమీది కోతిని తెమ్మంటావా? గుళ్లోని శివలింగం తెమ్మంటావా? తక్షణం తెస్తాను"

"గాడిద గుడ్డు తీసుకురా"

"ఛ... గాడిద గుడ్డెందుకురా నాన్నా... బాతుగుడ్డు తెస్తాను. సరేనా?"

"నాకు గాడిద గుడ్డే కావాలి!"

"అబ్బా అది తేవడం కుదరదురా కన్నా... అది కాకుండా మరేదైనా కోరిక కోరుకో..."

"అయితే ఈ వారం రోజుల్లో నాకు ఓ అందమైన అమ్మాయితో పెళ్లిచెయ్యి"

గతుక్కుమంది బామ్మ ఆ మాటకు.

"నీ చెల్లెలి పెళ్లి కానిదే వారం రోజుల్లో నీ పెళ్లెలా చేస్తాంరా?" అంది బామ్మ.

"ఏం... ఎందుకు చేయరు? ఇప్పటికే

ఇంటా, బయటా, ఆఫీసులోకూడా అందరూ నన్ను 'ముదిరిన బెండకాయ' అంటున్నారు. మొన్న ఒకడు వాడిపోయిన వంకాయ తెచ్చి నా చేతిలో పెట్టి 'ఉంచుకో బ్రదర్... ఇలాంటి వాడిపోయిన వంకాయలు నీలాంటి పెళ్ళికాని బ్రహ్మచారులదగ్గరుంటేనే అందం!'' అన్నాడు హేళనగా.

''ఛ... పిచ్చినాన్న. లోకం కాకులు. వాళ్ళు ఎన్నెన్నో అంటారు. అన్నింటికీ మనం బాధపడాలా?'' అంది బామ్మ.

''ఒక విషయం చెప్పేదా బామ్మా. తాతయ్య నిన్ను ఏ వయసులో పెళ్ళి చేసుకున్నాడు?''

''పదహారోయేట!'' మరి నా వయసిప్పుడు ముప్పై రెండు. మరి నాకింకా పెళ్ళెందుకు చేయలేదు?''

''అబ్బబ్బ... నీ చెల్లెలి పెళ్ళయిన తర్వాత నీకు చేస్తాంగా...''

''అసలు చెల్లెలికి పెళ్ళవుతుందా అని!''

''కన్నా!'' కోపంగా అరిచింది బామ్మ.

''ఏమిట్రా పాడుమాటలు మాట్లాడుతున్నావు. చెల్లెల్ని అంత మాటలనొచ్చా?''

''అనొచ్చు. దానికీ జన్మలో పెళ్ళికాదని తెలుసు. నాక్కూడా పెళ్ళికాదని తెలుసు. అందుకే అలా అంటున్నాను''

''నీకు పెళ్ళికాదంటే నమ్ముతాముగానీ, దానికి కాదంటే నమ్మను''

''ఎలా అవుద్దే చెప్పు... అదేమైనా కోటీశ్వరాలనుకుందా పెళ్ళంటూ చేసుకుంటే అమెరికాలో స్థిరపడ్డ భారతీయుణ్నే చేసుకుంటానని భీష్మప్రతిజ్ఞ చేయడానికి!'' ఆవేశంగా అరిచాడు లక్ష్మణ్.

''అదసలా కోరిక కోరుకోవడంలో తప్పేముంది కన్నా... ఏదో అది అమెరికాలో స్థిరపడ్డ భారతీయుణ్ని పెళ్ళిచేసుకోవాలని చిన్న కోరిక కోరుకుంది. దానికేం కాలు వంకా? చెయ్యి వంకా? 'ఊర్వశిలాంటి అందగత్తె! దాని కోరిక తీర్చడం మన కర్తవ్యం'' అంది బామ్మ.

''బామ్మా మనది మధ్యతరగతికుటుంబం.

## స్కూలు రికార్డు



ఢిల్లీకి చెందిన జ్యోత్స్న అనే ఓ విద్యార్థి మాతాజీ కేర్ పబ్లిక్ స్కూల్‌లో నర్సరీనుంచి 12వ తరగతివరకూ 2,420 రోజులు ఒక్కరోజుకూడా సెలవుతీసుకోకుండా తరగతిలో వున్నదట. ఈ రికార్డు వచ్చే సంవత్సరం లిమ్కా రికార్డుల పుస్తకంలోనూ, గిన్నిస్‌పుస్తకంలోనూ ఎక్కబోతోంది. తన స్కూలు వాతావరణం చాలా బాగా వుండడంవలననే నేనీ రికార్డు సాధించగలిగానని ఎంతో వినమ్రతతో చెప్తోంది జ్యోత్స్న. కంగ్రాట్స్ జ్యోత్స్నా!

— జూపిటర్

దాని కోరిక ఎలా తీరుతుంది చెప్పు'' అన్నాడు లక్ష్మణ్ విసుగ్గా.

''గ్యారంటీగా తీరుతుంది. అది నా మనమరాలు''. గర్వంగా చెప్పింది బామ్మ.

విసుగ్గా చేత్తో తన బట్టతలమీద మొట్టుకున్నాడు లక్ష్మణ్.

''ఏంట్రా కన్నా నీకు నువ్వే అలా తలమీద మొట్టుకుంటున్నావ్. ఐదు సంవత్సరాల క్రితం మీ తాత అలాగే తలమీద మొట్టుకుని నన్ను ఒంటరిదాన్నిచేసి వెళ్లిపోయాడు. నువ్వుకూడా ఆయనలా వెళ్లిపోతే ఇక నేనెలా బతకనురా నాన్నా...'' ఆందోళనగా అంది బామ్మ.

తల అటువైపుకు తిప్పుకున్నాడు లక్ష్మణ్.

''పెళ్లికాదని నువ్వు కంగారు పడకురా కన్నా... మీ అమ్మా నాన్నలు వధువుకోసం వెదుకుతున్నారు. ఇంకెంత, ఓ ఆర్నెల్లలో నీ చెల్లెలి పెళ్లి జరిగిపోద్ది. ఆ తర్వాత పెళ్లి నీదే...'' అంది బామ్మ.

''తెలిసిపోయింది. నాకీ జన్మలో పెళ్లి కాదని! ప్చ్...'' బాధగా మనసులో అనుకుంటూ లేచి బయటకు నడిచాడు లక్ష్మణ్.

◇ ◆ ◇

సమయయం ఉదయం పదిన్నర.

ఆఫీసులో ఉద్యోగస్తులందరూ హాయిగా నిద్రపోతున్నారు.

''అదేమిటి ఆఫీసులో, అందునా డ్యూటీ టైములో ఎవరైనా నిద్రపోతారా?'' అని ఆశ్చర్యపోకండి. ఇప్పటి గవర్నమెంటాఫీసుల్లో రోజూ జరిగే తతంగం అదే!... లక్ష్మణ్ మాత్రం నిద్రపోకుండా సీట్లో వెనక్కివాలి, తదేకంగా సీలింగ్ వంక చూస్తూ విషాదంగా నవ్వుకుంటున్నాడు.

లక్ష్మణ్ ప్రాణ స్నేహితుడు ప్లస్ తోటి ఉద్యోగస్తుడైన రాందాస్ మెలకువ వచ్చినప్పుడల్లా నిద్రపోకుండా వున్న లక్ష్మణ్‌ను చూస్తూ ఉలికి ఉలికి పడుతూ నిద్రలోకి జారుకుంటున్నాడు.

సాయంత్రం ఆఫీసయిపోయిన తరువాత అందరూ తెల్లారిందన్నట్లు ఫ్రెష్ నిద్రలేచి ఓసారి ఒళ్లు విరుచుకుని ఆఫీసులోంచి బయటికి నడిచారు.

రోడ్డుమీద నీరసంగా నడిచివెళ్తున్న లక్ష్మణ్‌ను చేరుకుని ''ఏరా లక్ష్మణ్ అలా హోటల్‌కెళ్లి టీ తాగుదామా?'' అనడిగాడు రాందాస్.

అలాగే అన్నట్లు నీరసంగా తలూపాడు లక్ష్మణ్.

ఇద్దరూ హోటల్‌కెళ్లి కూర్చున్నారు.

రాందాస్ రెండు టీలు ఆర్డరిచ్చాడు.

''ఏరా లక్ష్మణ్ ఈ మధ్య నువ్వు ఆఫీసులో సరిగా నిద్రపోవడంలేదేంటి?... అలాగైతే నీ ఆరోగ్యం పాడుకాదూ...'' అన్నాడు రాందాస్.

లక్ష్మణ్ కళ్లుచెమ్మగిల్లాయి ఆ మాటకు.

''ఎనీ ప్రాబ్లెమ్?'' అడిగాడు రాందాస్.

అంతే, ఆ మాటకు ఉరుము ఉరిమి మంగళం మీద పడ్డట్టు బోరుమని ఏడుస్తూ రాందాస్‌మీద పడిపోయాడు లక్ష్మణ్.

ఊహించని ఆ సంఘటనకు అవాక్కయిపోయాడు రాందాస్.

అప్పుడే టీ కప్పుల్తో అక్కడకు వచ్చిన వెయిటర్ నెత్తిమీద పిడుగు పడ్డట్టు ఝడుసుకుని, టీ కప్పుల్ని జారవిడిచాడు. రెండు

కప్పులూ నేలమీద పడి, ముక్కలు ముక్కలై పోయాయి. టీ అంతా నేలమీద ఒలికిపోయింది.

వెయిటర్ ఇద్దరివైపు చిరాగ్గా చూసి నేలంతా క్లీన్ చేసి వెళ్లిపోయాడు.

''ఊర్కో ఊర్కో'' అన్నాడు రాందాస్, లక్ష్మణ్‌ను ఓదారుస్తూ.

లక్ష్మణ్ కర్చీఫ్‌తో కళ్లు తుడుచుకుని ఊరుకున్నాడు.

''చెప్పు ఏం జరిగింది? కొంపదీసి నువ్వు అమితంగా ప్రేమించే నీ బొమ్మ 'టపా' కట్టేసిందేమిటి? అడిగాడు రాందాస్.

''ఛ దానికేం నిక్షేపంలా వుంది'' అన్నాడు లక్ష్మణ్.

కాసేపటికి వెయిటర్ భయంభయంగా వచ్చి రెండు టీకప్పులు టేబుల్‌పై పెట్టి పరుగులాంటి నడకతో అక్కడినుంచి వెళ్లిపోయాడు. అక్కడ వుంటే లక్ష్మణ్ మళ్లెక్కడ ఎవరిమీద పడి ఏడుస్తాడేమోనని అతని భయం!

ఇద్దరూ టీ సిప్ చేయసాగారు.

''మరేం ప్రాబ్లెం? కమాన్ టెల్ మీ...'' ఆసక్తిగా అడిగేడు రాందాస్.

''రేయ్ నీకు పెళ్లయి ఎన్ని సంవత్సరాలవుతోందిరా?'' అడిగాడు లక్ష్మణ్.


''దాదాపు ఆరు సంవత్సరాలు''

''చూశావా నీకు పెళ్లయి ఆరు సంవత్సరాలవుతోంది. నాకింకా పెళ్లే కాలేదు. నువ్వు నీ పెళ్లాంతో ఆరు సంవత్సరాలనుంచి హాయిగా కాపురం చేస్తున్నావు. నేనింకా బ్రహ్మచారినే'' విషాదంగాచెప్పాడు లక్ష్మణ్.

''అదృష్టవంతుడివి!'' అన్నాడు రాందాస్. తల వెంట్రుకలమధ్య వున్న మొట్టికాయల్ని బాధగా నిమురుకుంటూ.

''కాదు, దురదృష్టవంతుణ్ని! నేను వీలాగే ఓ అందమైన అమ్మాయిని పెళ్లిచేసుకుని ఎంచక్కా కాపురం చేయాలనుకుంటున్నాను'' అన్నాడు లక్ష్మణ్.

''హుఁ... పెళ్లి! కాపురం...!'' బాధగా మనసులో అనుకుని ''అయితే చేస్కో...



దీనికే ఇంత వర్రీ అవ్వాలా?'' అన్నాడు రాందాస్.

''కానీ నాకీ జన్మలో పెళ్లయ్యేటట్టు లేదు.'' వైరాగ్యంగా చెప్పాడు లక్ష్మణ్.

''ఏం ఎందుకని?''

''నాకు ఓ పెళ్లికెదిగిన చెల్లెలుందిగా... దాని పెళ్లి కానిదే నా పెళ్లెలా అవుతుంది చెప్పు?''

రాందాస్ భళ్లున నవ్వాడు. అతని నవ్వుకు కాస్త దూరంలో ఓ కుర్చీ కూర్చుని టీ చప్పరిస్తున్న ఒకాయన ఉలిక్కిపడ్డాడు. ఆయనలా అకస్మాత్తుగా ఉలిక్కిపడేసరికి, వేడి టీ పెదాలకు తాకి 'సురుక్కు'మని పెదాలు కాలాయి. చటుక్కున నాలుకతో పెదాలు తడుపుకుంటూ రాందాస్‌వైపు కోపంగా చూశాడాయన.

''పిచ్చోడా మీ చెల్లెలికూడా మ్యారేజ్ ఫిక్స్ చేస్తే, అసలు సమస్యే వుండదు'' అన్నాడు రాందాస్ నవ్వుని కంటిన్యూ చేస్తూ.

''కానీ, మా చెల్లెలు ఇక్కడివాణ్ని చేస్కోదంట. అమెరికాలో స్థిరపడ్డ భారతీయుణ్ని చేసుకుంటుందట''

రాందాస్ పెదాలమీది నవ్వు చటుక్కున మాయమైపోయిందా మాటకు.

''వ్వాట్?'' అన్నాడు ఆశ్చర్యంగా.

''తన స్నేహితురాలు అమెరికాలో స్థిరపడ్డ భారతీయుణ్ని చేసుకుని అతనితో అమెరికా వెళ్లిపోయిందట. తనలాగే నేనూ అమెరికాలో స్థిరపడ్డ భారతీయుణ్ని పెళ్లిచేసుకుని అమెరికా వెళ్లిపోతానంటూ భీష్మించుకుని కూర్చుంది మా చెల్లెలు'''

''అమ్మో పెద్ద సమస్యే...''

''అవున్రా చాలా పెద్ద సమస్య''

''మరి మీ అమ్మానాన్నలేమంటున్నారు?''

''ఇక్కడే ఓ యోగ్యుడికిచ్చి పెళ్లిచేయాలనుకుంటున్నారు. కాని, వినడంలేదు మా చెల్లెలు. పెళ్లంటూ చేసుకుంటే అమెరికా అబ్బాయినే చేసుకుంటాను. లేకపోతే అసలు పెళ్లే చేసుకోనంటుంది. రేయ్ నువ్వు మంచి మంచి అయిడియాలు ఆలోచిస్తావుగా.. మా చెల్లెలు మనసు మార్చడానికి ఓ మాంఛి అయిడియా ఆలోచించరా... ప్లీజ్...'' బ్రతిమిలాడాడు లక్ష్మణ్.

రాందాస్ గంభీరంగా ముఖంపెట్టి ఆలోచించసాగాడు.

అతనివేపు ఉద్విగ్నంగా చూడసాగేడు లక్ష్మణ్.

రాందాస్ ఓ ఐదు నిమిషాలు డీప్‌గా ఆలోచించి 'ఐడియా' అనరిచాడు. ఆ అరుపుకి లక్ష్మణ్ త్రుళ్లిపడ్డాడు.

చెప్పమన్నట్టు కుతూహలంగా తల ముందుకి వంచాడు లక్ష్మణ్. రాందాస్, తనాలోచించిన అయిడియా అతని చెవిలో చెప్పాడు.

''వండర్‌ఫుల్ ఐడియా!'' అన్నాడు లక్ష్మణ్.

గర్వంగా నవ్వాడు రాందాస్.

లక్ష్మణ్ టీ బిల్ చెల్లించాక ఇద్దరూ హోటల్లోంచి బయటకొచ్చారు.

''రేయ్ రాందాస్ నీకు ఇంత మంచి ఐడియాలు ఎలా వస్తాయిరా?'' అడిగాడు లక్ష్మణ్, రోడ్డుమీద నడుస్తూ.

ఉబ్బి తబ్బిబ్బయిపోయాడు రాందాస్ ఆ మాటకు. ఓ చిన్న నవ్వు నవ్వి ఊరుకున్నాడు.

"రేయ్ నువ్వసలు సైంటిస్ట్ అయ్యుండాల్సింది. గొప్ప గొప్ప సైంటిస్టులుకూడా నీలాగా ఆలోచించరు" అన్నాడు లక్ష్మణ్.

పట్టరాని ఆనందంతో ఉక్కిరిబిక్కిరైపోయాడు రాందాస్.

ఆయువేపే వస్తున్న ఒకతణ్ని హఠాత్తుగా కౌగిలించుకుని, ఏడ్చేశాడు. అతను కొయ్యబారిపోయాడు. అంతలోనే నిగ్రహించుకుని, "డోంట్ క్రై బ్రదర్ డోంట్ క్రై... పోయినవాళ్లు ఎలాగూ తిరిగి రారు. నువ్వేమీ వర్రీకాకు. వర్రీ అవుతే నువ్వూ నీ భార్యలాగే పోగలవు. హార్ట్ డౌన్ బ్రదర్ హార్ట్ డౌన్" అనంటూ అతను వెళ్లిపోయాడు.

ఈసారి రాందాస్ కొయ్యబారిపోయాడు ఆ మాటలకు.

"అదేమిట్రా అలా అంటున్నాడతను?" అప్‌సెట్ అవుతూ లక్ష్మణ్‌ని అడిగాడు రాందాస్.

లక్ష్మణ్ తడబడ్డాడు. "పాపం వాడి ఫెలో కావచ్చు" జాలిగా చూస్తూ చెప్పాడు.

"అరె మాడ్ ఫెలో అని నువ్వనగా ఓ విషయం గుర్తొచ్చింది నాకు. మన గంగాధర్ విషయం నీకు తెలుసా?" అన్నాడు రాందాస్.

"ఎవడూ... మన జక్కుల గంగాధర్‌గాడా?"

"అవును."

"తెలియదురా... ఏమయింది?"

"పాపం, ఇంకా ఏం కావాలి? కాకూడనిదే అయింది"

"అబ్బ కాస్త అర్థమయ్యేట్టు చెప్పరా"

"వాడు తన వెహికల్ పోయిందని కంప్లయింట్ ఇవ్వడానికి పోలీస్ స్టేషన్‌కెళ్తే, "నీ దంతం ఏది? ఎందుకొచ్చావిక్కడికి? చెప్పు... నీకూ ఆ మంగళ్ల దంతాలు ఎందుకు గొడవలయ్యాయి? మీ అయినోళ్లు ఏక్ట్ చేస్తున్నారా? ఇవ్వాళ ఎవర్ని కలిశావ్ ని స్టేషన్? టోక్ మీ" అని ప్రశ్నల వర్షం


## ఉంగరం

"ఏమండీ" అన్నాది గీత.

[illegible]

[illegible]

-- కె.వి. [illegible] (కాకినాడ)



కురిపించాడట ఎస్సై నాయుడు. ఆ ప్రశ్నల వర్షానికి వాడి మెదడు వాచి చిట్లిపోయింది. అంతే, పిచ్చిగా నవ్వుతూ 'నేను సి.ఎంను ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిని. ఈ రాష్ట్రాన్ని పక్క రాష్ట్రానికి అమ్మేస్తాను. అహహ... అమ్మేస్తాను' అనరుస్తూ స్టేషన్లోంచి బయట కు పరుగెత్తాడట. వాడు టాంక్‌బండ్‌మీద పిచ్చిగా తిరుగుతున్నాడు'' బాధగా చెప్పాడు రాందాస్.

''ప్చ్... పాపం!'' కుమిలిపోతూ అన్నాడు లక్ష్మణ్.

''రేయ్ లక్ష్మణ్ ఎప్పుడైనా పోలీస్ స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరమొస్తే చచ్చినా వెళ్లకు. వెళ్లావో నీ పని ఢాం...'' హెచ్చరిస్తూ అన్నాడు రాందాస్.

''అమ్మో ఆస్సలు వెళ్లను'' గుండెలమీద చేతులేసుకుంటూ అన్నాడు లక్ష్మణ్.

''ఇంకో విషయం చెప్పడం మరచిపోయాను. ఓ మర్డర్ కేసు పది నెలలైనా ఎటూ తేలకపోయేసరికి చిరాకుతో తన స్టేషన్‌లోని ఓ కానిస్టేబుల్నే అరెస్టుచేసి, పై అధికారులకు 'వీడేసార్ మర్డర్ చేసింది' అని చెప్పాడట ఓ ఇన్స్పెక్టర్''

''మైగాడ్! ఎంత ఘోరం!''

''మరే. ఈ రోజుల్లో అలాగే జరుగుతున్నాయి. మనం కాస్త జాగ్రత్తగా వుండాలి'' అన్నాడు రాందాస్.

ఆ తరువాత ఇద్దరూ విడిపోయి, ఎవరింటికి వారు వెళ్లిపోయారు.

◇ ◆ ◇

ఇంట్లో తన తల్లిదండ్రులతో ''మమ్మీ.. డాడీ... ఇంతకుముందు బజార్లో పెళ్లిళ్ల పేరయ్య కలిశాడు. వచ్చేవారం ఏడో తారీఖున మన చెల్లెల్ని చూడడానికి అమెరికానుంచి ఓ ఫామిలీ వస్తున్నట్టు చెప్పాడు'' అని అన్నాడు లక్ష్మణ్.

తండ్రి రామనాథం 'మంచిది' అన్నాడు అయిష్టంగా.

తల్లి రామలక్ష్మి 'శుభం' అంది విచారంగా.

తన గదిలో కూర్చుని ఒకదాని తర్వాత మరొకటి అందమైన కలలు కంటున్న లక్ష్మణ్ చెల్లెలు సుశీల అతని మాటలు విని ఆనందభరితురాలయింది.

◇ ◆ ◇

ఆరోజు ఎప్పటిలా ఎనిమిది గంటలకు కాకుండా ఆరుగంటలకే నిద్రలేచి, స్నానాలవీ చేసి అందంగా అలంకరించుకుంది సుశీల.

ఆమె ముఖం ఆనందంతో కళకళలాడుతోంది. ఓ అందమైన కలకనడంకోసం తన గదిలోకి వెళ్లి బెడ్‌మీద వాలిపోయి కళ్లు మూసుకుంది.

ఓ హాండ్సమ్ బాయ్ అమెరికానుండి వచ్చినట్టు, తనని చూసి ముగ్ధుడైపోయినట్లు, వెంటనే తనని పెళ్లి చేసుకుని, అమెరికా తీసుకెళ్లినట్లు... అఅలా అలా ఓ అందమైన కల కనసాగింది సుశీల.

లక్ష్మణ్ తయారైన పిండివంటల్ని వెంట వెంటనే తెచ్చి డైనింగ్ టేబుల్‌పై సర్దసాగాడు. అతని తల్లిదండ్రులు హాల్లో ఓ సోఫాలో కూర్చుని వున్నారు.

సరిగ్గా ఎనిమిది గంటలకు ఓ తెల్లని మారుతీ కారొచ్చి ఇంటిముందాగింది. అంతా కారువద్దకు పరుగెత్తారు.

కారులోంచి సూట్‌లో వున్న ఓ యువ

కుడు, అతని తర్వాత ఓ వృద్ధ జంట దిగారు. సూట్‌లో వున్న ఆ యువకుడు మరెవరోకాదు. రాందాస్.

లక్ష్మణ్ తల్లిదండ్రులు వాళ్లని సాదరంగా ఇంట్లోకి ఆహ్వానించారు. అంతా ఇంట్లోకి వెళ్లారు.

"రేయ్ రాందాస్ నువ్వీ సూట్‌లో అచ్చం అమెరికా అబ్బాయిలా వున్నావు" సూట్‌లో వున్న రాందాస్ చెవిలో గుసగుసగా చెప్పాడు లక్ష్మణ్.

రాందాస్ పొంగిపోయాడామాటకి.

"మమ్మీ... డాడీ... కూర్చోండి" ఓ సోఫా చూపిస్తూ తన తల్లిదండ్రులతో వినయంగా అన్నాడు రాందాస్.

"ఏంటి కూచునేది. టైం ఇంకా అరగంటే వుంది. టైం ఎక్కువైందో రేటు పెరిగిపోద్ది" అంది రాందాస్ తల్లి సోఫాలో కూర్చుంటూ.

అంతా ఉలిక్కిపడ్డారు ఆమె మాటలకి.

రాందాస్, లక్ష్మణ్‌లైతే పక్కలో బాంబు పడ్డట్టు అదిరిపడ్డారు.

రాందాస్‌తో వచ్చిన ఆ వృద్ధజంట నిజంగా అతని తల్లిదండ్రులుకాదు. 'ప్రజా పీడిత' అనే నాటక కంపెనీకి చెందిన ఆర్టిస్టులు. 'నాటకం'కోసం వాళ్లని కిరాయికి తెచ్చాడు రాందాస్.

పళ్లు పటపట కొరుకుతూ ఆమెవేపు కోపంగా చూశాడు రాందాస్. ఆ తర్వాత లక్ష్మణ్ తల్లిదండ్రులవంక చూస్తూ "మా అమ్మకి ఓసారి అమెరికాలో కారాక్సిడెంటయింది. అప్పటినుంచి సరిగా ప్రవర్తించడంలేదు. ఏదేదో వాగుతుంటుంది. అప్పుడప్పుడు నేను డ్రామా ఆర్టిస్టును. సినిమా హీరోయిన్ను అనంటుంది. మీరేమీ పట్టించుకోవద్దండి" బలవంతంగా నవ్వుతూ చెప్పాడు రాందాస్.

అలాగే అన్నట్లు తలకాయలాడించారు లక్ష్మణ్ తల్లిదండ్రులు. కాసేపటికి సుశీల ఒయ్యారంగా నడుచుకుంటూ వచ్చి అందరికీ కాఫీ కప్పులు అందించి మరో సోఫాలో

## తారుమారు



రిపోర్టుల తారుమారులతో డాక్టర్లు ఎన్నో పొరపాట్లు చేస్తూ వుంటారు. అలాంటి పొరపాటు మొన్నీమధ్యన ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లోనూ జరిగిందట. షీమల అనే 30 సంవత్సరాల యువతికి రొమ్ములో గడ్డ వుందని రకరకాల పరీక్షలు చేశారట. అయితే ఆమె రిపోర్ట్‌కు బదులు ఆరోజున మరో క్యాన్సర్ రోగి రిపోర్ట్ డాక్టర్ల చేతిలో పడడంతో రొమ్ముక్యాన్సర్ అంటూ వారు వెంటనే ఆపరేషన్ చేశారట! అయితే అంతా అయిన తర్వాతగానీ డాక్టర్లకు తాము చేసిన పొరపాటు తెలిసిరాలేదట! మళ్లీ ఇంకోసారి ఆపరేషన్ చేసి, ఆమె బ్రెస్ట్‌ను సరిదిద్దడానికి ప్రయత్నించారట! పాపం షీమల!

— జూపిటర్

మార్చుంది.

రాందాస్ ఆమెను కాసేపు తదేకంగా చూసి "డాడీ... మీక్కాబోయే కోడలెలా వుంది?" అనడిగేడు తండ్రిని.

"బాగుంది, బాగుంది. మా డ్రామా కంపెనీలో చేరితే గ్యారంటీగా హీరోయిన్ వేషమిప్పిస్తాను" కుషీగా చెప్పాడాయన.

రాందాస్ గట్టిగా అతని తొడ గిల్లాడు. బాధతో ఆయన విలవిల్లాడిపోయాడు.

రాందాస్ కాఫీ సిప్‌చేసి, ఖాళీ కప్పుని కిటికీలోంచి బయటకు విసిరేశాడు. అతని తల్లిదండ్రులుకూడా ఖాళీ కప్పుల్ని బయటికి విసిరేశారు.

అంతా విస్తుబోయారు. సుశీలైతే నిశ్చేష్టురాలైపోయింది.

"ఏమనుకోకండి. దేన్నైనా ఒకసారి వాడితే ఇక మరోసారి వాడటం మాకలవాటు లేదు. ఇది అమెరికాలో ఫాషన్" డిగ్నిటీగా స్మైల్ చేస్తూ చెప్పాడు రాందాస్.

ఆ మాటలకు అంతా అయోమయంగా ముఖాలు చూసుకున్నారు. సుశీలయితే వణికిపోయింది.

"కొంపదీసి పెళ్లి చేసుకున్నాక, నన్ను కూడా ఓసారి వాడి, తర్వాత బయటకు విసిరికొడతాడా?' అని భయంగా మనసులోనే అనుకుంది సుశీల.

"అమ్మాయి పేరు శ్రీదేవా? జయప్రదా?" అడిగింది రాందాస్ తల్లి.

"రెండూ కాదండి. సుశీల" చెప్పింది లక్ష్మణ్ తల్లి.

"చూడండి సుశీలగారూ మీకు ఏమేం డ్యాన్సులొస్తాయి?" స్టైల్‌గా సిగార్ వెలిగిస్తూ అడిగాడు రాందాస్.

"కూచిపూడి, భరతనాట్యం." సిగ్గుపడుతూ చెప్పింది సుశీల.

"రెండే వచ్చా?"

"అవునన్నట్లు తలూపిందామె.

"అమెరికాలో కూచిపూడి డ్యాన్స్ చేస్తే వెలివేస్తారు. భరతనాట్యం చేస్తే ఏకంగా చితకబాదుతారు కదూ మమ్మీ?" తల్లివేపు చూస్తూ అన్నాడు రాందాస్

"నాకేం తెలుసు అమెరికా సంగతులు!" అందామె.

ఓ క్షణం బిత్తరపోయాడు రాందాస్. తర్వాత తేరుకుని సుశీలవంక చూస్తూ "మీకు బ్రేక్ డాన్స్, షేక్ డ్యాన్స్, మంకీ డ్యాన్స్, మ్యాప్ మ్యాప్ డాన్స్‌లాంటివి రావా? అనడిగాడు.

రావన్నట్లు తలూపింది సుశీల.

"షేమ్!... అలాంటి డ్యాన్సులకే అమెరికా పెట్టింది పేరు. అవి మీకు రావంటే షేమ్ షేమ్... పోనీ పాశ్చాత్య సంగీతంపై మీ అభిప్రాయమేమిటి?" అడిగాడు రాందాస్.

"చాలా ఛెండాలమైన సంగీతమది" అంది సుశీల అయిష్టంగా.

"పాశ్చాత్య సంగీతం ఛెండాలమైనదైతే మీకు పాశ్చాత్య సంగీతానికి ఆలవాలమైన అమెరికాలో వుండే అబ్బాయెందుకు?" అన్నాడు రాందాస్.

సుశీల తడబడింది ఆ మాటకు.

"చూడండి మిస్. ఇండియా వేరు. అమెరికా వేరు. నేను అమెరికాలో వున్నా, ఇండియా అమ్మాయినే పెళ్లిచేసుకుందామనుకున్నాను. ఆ ఇండియా అమ్మాయి ఆధునికతకు అద్దం పట్టే రీతిలో వుండాలను

కున్నాను. అంటే ఇంటికి ఎవరొచ్చినా వారితో కలిసి డ్యాన్స్ చేయడం, కిస్సులియ్యడం, అవసరమైతే గాఢమైన కౌగిలినివ్వడం, సిగరెట్స్ స్మోక్ చేయడంలాంటివన్నమాట. అలాంటివి మీలో వున్నట్లు నాకు కనబడడం లేదు. వాటిని మీరు అలవర్చుకుంటారా?'' అన్నాడు రాందాస్.

''ఛీ... ఛీ...'' అంది సుశీల.

''అలా ఛీఛీ అంటూ మడికట్టుకుని కూర్చుంటే అక్కడ ఎవ్వరూ సన్నిహితం కారు. పైపెచ్చు పిట్టల్ని కాల్చినట్టు కాల్చేసే ప్రమాదముంది. అది సరేగాని, మీరిప్పటికి ఎందర్ని ప్రేమించారు?'' అడిగాడు రాందాస్.

ఆమాటకు సుశీలకళ్లు కన్నీళ్లతో నిండిపోయాయి.


''నాకలాంటి చెడు బుద్ధులు లేవు'' అంది రుద్ధ గొంతుతో.

అయితే మీ దగ్గరున్నవన్నీ చెడుబుద్ధులేనన్నమాట. అక్కడ అమెరికాలో ఒకరిని ప్రేమిస్తూ మరొకరిని పెళ్లిచేసుకుంటే ఆ అమ్మాయి చాలా మంచిదన్నమాట. డేటింగ్ పేరిట ఓ నాలుగైదుసార్లు ప్రెగ్నెంటై, అబార్షన్లు చేయించుకుంటే గౌరవప్రదమైన గర్లన్నమాట. మీకలాంటి మంచి లక్షణాలు లేవంటే మీరు చెడ్డమ్మాయన్నమాట. నేను చాలా మంచబ్బాయినని అక్కడ అందరూ అంటారు. నేనిప్పటికి నలుగురమ్మాయిల్ని గర్భవతుల్ని చేశాను. ఓ ఐదుగుర అమ్మాయిల్ని ఒకరికి తెలీకుండా మరొకర్ని ప్రేమిస్తున్నాను. అహహ...'' బిగ్గరగా నవ్వుతూ చెప్పాడు రాందాస్.

సుశీల ఏడుస్తూ సోఫాలోంచి లేచి తనగదిలోకి పరుగెత్తింది.

రాందాస్ లక్ష్మణ్ తల్లిదండ్రులవైపు చూస్తూ ''నాకు మీ అమ్మాయి నచ్చింది. త్వరలో ఓ అందమైన 'స్మశానం'లో, ప్రక్కనే శవాలు కాలుతుండగా 'పెళ్లి ముహూర్తం' పెట్టుకుందాం'' అన్నాడు.

ఆ మాటలకు ఖిన్నులయ్యారు లక్ష్మణ్



తల్లిదండ్రులు. వాళ్ల ముఖంలో మార్పుల్ని గమనించి "అక్కడ, అమెరికాలో స్మశానంలో ఎంగేజ్‌మెంట్ చేసుకోవడం ఓ పెద్ద ఫాషన్" అన్నాడు రాందాస్.

"ఇక మేం వెళ్లొస్తాం. మాకు డ్రామాకు టైమవుతుంది. టైం ఎక్కువైతే మా డైరెక్టర్‌గారు ఇవ్వాల్టి జీతంలో ఓ ఇరవై రూపాయలు కట్ చేసేస్తారు" అంది రాందాస్ తల్లి.

అయోమయంగా చూశారు లక్ష్మణ్ తల్లిదండ్రులు.

"ఇంతకుముందే చెప్పానుకదా మా అమ్మకు యాక్సిడెంటయ్యిందని!" అని చెప్పి, సోఫాలోంచి లేచి "మేం వెళ్లొస్తాం ఇక్కడ ఓ స్మశానంలో ఛీఛీ... ఓ హోటల్లో వుంటున్నాము. ఇదుగోండి మా అడ్రస్..." అంటూ ఓ కార్డిచ్చి తన తల్లిదండ్రులతో బయటకు వెళ్లాడు రాందాస్.

లక్ష్మణ్ బయటకొచ్చి వాళ్లకి షేక్‌హాండిచ్చాడు సంతోషంగా.

◇ ◆ ◇

"సుశీలా.. అతనికి నువ్వు నచ్చావట... పెళ్లి నిశ్చయం చేయమంటావా?" అడిగింది తల్లి సుశీలను.


"వద్దు వద్దు. నాకసలు అమెరికా అబ్బాయే వద్దు. బుద్ధి గడ్డితిని అమెరికా అబ్బాయిని చేసుకుంటానన్నాను. ఛీఛీ అక్కడివాణ్ణి చేసుకుని ఛస్తూ బ్రతకడంకంటే ఇక్కడ ఓ రిక్షా తొక్కేవాడ్ని చేసుకున్నా బాగుంటుంది. నాకు ఇక్కడే సంబంధాలు చూడండమ్మా" అంది సుశీల.

ఆ మాటలకు లక్ష్మణ్ తల్లిదండ్రులు ఆనందపడిపోయారు.

లక్ష్మణ్ సంతోషానికైతే అవధుల్లేకుండా పోయింది.

"ఇక త్వరలో నా పెళ్లి జరిగినట్లే" అని సంతోషంగా మనసులో అనుకున్నాడు. వెంటనే వెళ్లి రాందాస్‌కు ఓ బార్‌లో మంచి డిన్నరిచ్చాడు.

◇ ◆ ◇



డిజైన్: ఆర్.తారాబాలకృష్ణ (హైదరాబాద్)